
నవతా చిత్ర వారి
జమిందారు గారి అమ్మాయి
దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు నిర్మాత: యస్. కృష్ణంరాజు
సహనిర్మాతలు: డి. శ్రీరంగరాజు, ఆర్. విజయరామరాజు
కథ: డి.వి. నరసరాజు, సంగీతం: జి.కె. వెంకటేశ్, ఛాయ: సుఖదేవ్ కూర్పు: వాసు కళ: కళాధర్
సోల్ డిస్ట్రిబ్యూటర్స్
అన్నపూర్ణా పిక్చర్స్

'జమీందారుగారి అమ్మాయి'

— కథా సంగ్రహం —

సప్త వ్యసనాలు అన్నారు కాని — అతి మంచితనం, కీర్తి కండూతికూడా మరో వ్యసనంగా చెప్పవచ్చు! తనకు మాలిన ధర్మం మొదలు చెడ్డ బేరం అంటారు!

జమిందారు మహీపతిగారి విషయంలో ఈ విషయం అక్షర సత్యంగా ఋజువైంది! కాలం మారుతున్నా కాలానుగుణంగా మారలేని మనిషి మహీపతి. అందువల్లే లక్షల కొద్దీ ఆస్థి దానధర్మాలకు హరించుకుపోయింది

మహీపతి కూతురు పార్వతిని తన ఆకతాయి కొడుక్కి యిచ్చి పెళ్ళి చేయటానికి యిష్టపడకపోవటంతో అప్పుయిచ్చిన లింగరాజు మహీపతి ఇంద్ర భవనాన్ని వేలం వేయించాడు

పరిస్థితుల ప్రాబల్యానికి తలవొగ్గిన మహీపతి కట్టుగుడ్డలతో-కన్నబిడ్డలతో సత్రం పాలయ్యాడు! సంసారాన్ని పోషించడంకోసం ఉద్యోగంలో చేరిన మహీపతి కొడుకు రవి పాపిష్టి విధి లీల వల్ల ప్రమాదానికిలోనై కాలు విరగ్గొట్టుకున్నాడు —

అనారోగ్యంతో బాధపడుతున్న తండ్రికోసం — కుంటివాడైన అన్నగారికోసం భర్తని పోగొట్టుకుని పుట్టింటికి చేరిన అక్కగారికోసం మహీపతి చిన్నకూతురు పార్వతి తండ్రికి యిష్టంలేకపోయినా ఉద్యోగం చేయక తప్పలేదు —

ఇంద్ర భవనాన్ని వేలంలోకొన్న లక్ష్మీకాంతారావుగారి యింట్లో ఉద్యోగానికి చేరింది. అయితే తన యింట్లోనే తాను ఆయాగా పనిచేస్తోందని మాత్రం తండ్రికి తెలియనివ్వలేదు — అయితే వయసులోవున్న లక్ష్మీకాంతారావుగారి కూతురు లత మోసగాడైన సుందర్ ప్రణయం అనే వలలో చిక్కుకుందని, ఆమెను కాపాడటానికి సర్వవిధాలా ప్రయత్నం చేసింది.

అమెరికాలో చదువుకొంటున్న లక్ష్మీకాంతారావుగారికొడుకు రమేష్ తిరిగివచ్చాడు. ప్రథమంలో పార్వతిని చులకన భావంతో చూసినా క్రమంగా ఆమెకు సన్నిహితుడయ్యాడు — పార్వతి మహీపతిగారి కూతురు అని తెలియగానే లక్ష్మీకాంతారావు దంపతులు ఆమెను రెట్టింపు ఆదరణతో చూడసాగారు!

అయితే, తన ప్రణయానికి అడ్డుపడిందన్న ఆవేశంతో సుందర్, మహీపతిగారితో పార్వతి రమేష్‌తో ప్రణయం సాగిస్తోందని చెప్పాడు! వంశ ప్రతిష్టను ప్రాణప్రదంగా ఎంచుకొనే జమిందారు మహీపతి ఆవేశంలో తుపాకీపుచ్చుకుబయల్దేరాడు.

ఆ తరువాత....హృద్యమైన సంఘటనలతో హృదయాన్ని కదిలించే సన్నివేశాలతో నిండిన 'జమిందారుగారి అమ్మాయి' చిత్రం చూడండి.

❋ పాటలు ❋

రచన : ఆరుద్ర పాడినవారు : నవకాంత్ & జె. గిరిజ బృందం.

ఇంటింట దీపాలు వెలగాలి – మన
ఊరంత చీకట్లు తొలగాలి
కలవారి లోగిట్లో – నిరుపేద ముంగిట్లో
ఒకలాగె కాంతులు నిండాలి ॥ఇంటింట॥

ఓ యింట చిరుదివ్వె నిలబెడితె
పదివేల దీపాలు వెలిగేను
పొరుగింటి పుణ్యాలు ఇరుగింటి సౌఖ్యాలు
కలబోసి జనులంత బతకాలి ॥ఇంటింట॥

దివినుండి వెలుతురు దినదినము వస్తుంది – అది
భువినుండి ఈ రేయి పొంగింది
రంగు రంగుల కాంతి రమ్యమైన కాంతి
కలకాలం కన్నుల్లో నిలపాలి ॥ఇంటింట॥

రచన : వక్కలంక లక్ష్మీపతిరావు పాడినవారు : రామక్రిష్ణ

లోకపు చదరంగంలో
ఈ లోకపు చదరంగంలో
జీవులంతా పావులే
ఎవరెపుడేమౌతారో
ఎరిగినవారే లేరులే.... లేరులే.... లేరులే....

వెలుగునిచ్చే దీపం – కాలిపోతుందిలే – అది
కరిగిపోతుందిలే – నీడనిచ్చే వృక్షం
ఎండిపోతుందిలే – అది పండిపోతుందిలే

తనువుకోసి దానమిచ్చిన – కర్ణుడే త్యాగిరా – ఈ
జగతికే నీతిరా
కోటి సిరులూ మిగలకునా
త్యాగమే నిలచురా – ఆ ఫలితమే చాలురా

పాడినవారు : ఎస్. జానకి

రచన : కె. కోదండపాణి

అబ్బ ! నా పాడు బతుకు – ఎవరితోటి సెప్పుకొందునే
నేనెవరితోటి సెప్పుకొందునే
బాడీలు తొడగనీదు – బావికాడ కెల్లనీదు
సిలుకు సీర కట్టనీదు – సినిమాకి ఎల్లనీదు
పాడు బెమ్మ ఏమి రాసెనే
అన్నాయం రాత రాసెనే

ఓ రంగీ – ఓ మంగీ

ఎన్నాళ్లూ ఓర్సుకొందునే – నే నెన్నాళ్లు ఓర్సుకొందునే
సుక్కబొట్టు పెట్టనీదు – సుట్టాల సూడనీదు
సుట్టు పక్క కెల్లనీదు – సున్నానికి పోనీదు
పాడు బెమ్మ ఏమి రాసెనే
అన్నాయం రాత రాసెనే

ఓ రంగీ – ఓ మంగీ

ఎన్నాళ్ళు ఓర్సుకొందునే – నే నెన్నాళ్లు ఓర్సుకొందునే
అద్దంలో సూడనీదు – మిద్దిమీది కెల్లనీదు
పూలేమో పెట్టనీదు – కొప్పైనా దువ్వనీదు
పాడు బెమ్మ ఏమి రాసెనే
అన్నాయం రాత రాసెనే

ఓ రంగీ – ఓ మంగీ

ఎన్నాళ్లు ఓర్సుకొందునే – నే నెన్నాళ్ళు ఓర్సుకొందునే

రచన : కొసరాజు పాడినవారు : రమేష్, పుష్పలత

చాకిరేవుకాడ నీ సోకు
చూడగానె జిల్లంది నాకు
రాసిపెట్టి వున్నాది మనకు
ఇలా రాసిపెట్టి వున్నాది మనకు
మంగమ్మా ! నువ్వు ఉతుకుతూంచే అందం
అబ్బ ! వేశావె బంధం

ఒరె, నీ సోకు ఆపరా రాజూ – గంగరాజూ
రాజూ – విన్నూ వదలకుండ ఉతుకుతా

బండనేసి రాస్తా - రాతి బండనేసి రాస్తా
నీ పైటలోనె ఉన్నాది బింకం
- ఏం; వొళ్లు తీపుగా ఉందా ?
నీ వొంపు సొంపులో వుంది పొంకం
- ఏం; వొళ్లు జిలగా వుందా ?
నీ కోపంలో వున్నాది కైపు
నా చెయ్యి పడితె తెలుస్తుంది తీపు
అబ్బ ! మంగమ్మా....
నువ్వు నడుస్తుంటె అందం - అబ్బ వేళావే బంధం :
తడిసిన నీ వొళ్లు తాకుతూంటే - తాకుతూంటే ?!
వెచ్చవెచ్చగా వేడి పుడుతూంటే - ఆc ! అలాగా ?!
ఎక్కడో వున్నట్టు నాకుందీ
ఇక్కడే వున్నట్టు నాకుందీ
అబ్బ ! మంగమ్మా....
మనం కలిసుంటే అందం
అబ్బ - వేళావె బంధం
ఒరే; నీ సోకే సోకురా రాజూ - గంగరాజూ
మంగమ్మా - రాజూ - మంగమ్మా - రాజూ

రచన : ఆరుద్ర పాడినవారు ; ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎల్.ఆర్. ఈశ్వ

దిసీజ్ లైఫ్ - దిసీజ్ యూత్
ఇది జీవితం - ఇది యౌవ్వనం
స్నేహాలు మోహాలు విరితేనే చిలికించగా
రాగాల భోగాల హృదయాలు పులకించుటే - ప్రేమ
చలిరేయి నెలరాజు నులివెచ్చన
నడిమంట దినరాజు కడుచల్లన
వలపులోన రేయిపగలు వాసంత శోభ
ప్రణయాలు పన్నీటి అలలౌనులే
కలలన్ని కర్పూర శిలలౌనులే
ఆదమరచే లేతవలపే ఆనంద సీమ

పాడినవారు : పి. సుశీల

రచన : డా॥ సి. నారాయణరెడ్డి

ఓ కొండపల్లి బొమ్మా ! – నీ కులుకులు చాలమ్మా !
పరువాలూ అందాలూ – పదిలపరచు కోవమ్మా ! !

ఎవరో ఎవరో వస్తారు ! – ఎంతో
ఎంతో లాలనగా చేయి వేస్తారు
వచ్చిన ప్రతివారూ – నీ విలువ లెరుగలేరు
మెచ్చిన ప్రతిమనసూ మనసిచ్చుకోలేదు

మెరిసే అందంలో లేనిదీ – చల్లగ
విరిసే ఆత్మలోనే ఉన్నది.
అంగడిలో నిలిపిన బొమ్మకు ఖరీదు కడతారు
ఆలయాన వెలసిన బొమ్మకు హారతి పడతారు

పాడినవారు : పి. సుశీల

రచన : దాశరథి

మ్రోగింది వీణా – పదే పదే
హృదయాలలోన – ఆ దివ్యరాగం
అనురాగమై – సాగిందిలే

అధరాలమీద – ఆడింది నామం
కనుపాపలందు – కదిలింది రూపం
ఆ రూపమే – మరీ మరీ – నిలిచిందిలే

సిరిమల్లె పువ్వు – కురిసింది నవ్వు
నెలరాజు అందం – వేసింది బంధం
ఆ బంధమే – మరీ మరీ – ఆనందమే

రచన : దాశరథి పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మ్రోగింది వీణా – పదే దేదే
హృదయాలలోన – ఆ దివ్యరాగం
అనురాగమై – సాగిందిలే

అధరాలమీద – ఆడింది నీవే
కనుపాపలందు – కదిలింది నీవే
ఆ రూపమే – మరీ మరీ – నిలిచిందిలే

సిరిమల్లె పువ్వు – కురిసింది నవ్వు
నెలరాజు అందం – వెసింది బంధం
ఆ బంధమే – మరీ మరి – ఆనందమే

తారాగణం

ఊర్వశి శారద - గుమ్మడి - రంగనాథ్ - రాజబాబు

గిరిబాబు - అల్లు రామలింగయ్య - రావి కొండలరావు

సారధి - పి. జె. శర్మ - కాకరాల

మమత - క్రిష్ణకుమారి - టి. జి. కమల - గిరిజారాణి

జయవిజయ - బేబీ పరళ

మరియు

డాన్సు : రమాప్రభ అండ్ పార్టీ

నూతన నటుడు : **ఎమ్. వెంకటేశ్వరరావు** మొదలగువారు

సాంకేతికవర్గం

మాటలు : డి. వి. నరసరాజు

పాటలు : దాశరధి, ఆరుద్ర, డా॥ సి. నారాయణరెడ్డి
కొసరాజు, వక్కలంక లక్ష్మీపతిరావు
కె. కోదండపాణి

సంగీతం : జి. కె. వెంకటేష్

ఛాయాగ్రహణం : సుఖదేవ్

కళ : కళాధర్

కూర్పు : డి. వాసు

ప్రెస్ పబ్లిసిటీ : అన్నపూర్ణ అడ్వర్టైజర్సు

ప్రొడక్షన్ కంట్రోలర్ : ఐ. నాగేంద్రరావు

ప్రొడక్షన్ మేనేజర్స్ : లక్ష్మీపతిరాజు, యం. బాలక్రిష్ణ. B. Com.

అసోసియేట్ డైరెక్టర్ : జి. ఎ. కె. శంభుప్రసాద్

సహ నిర్మాతలు : డి. శ్రీరంగరాజు, ఆర్. విజయరామరాజు

శ్రీ పద్మనాభ, విజయవాడ-౨.


నవతా చిత్ర వారి
జమిందారు గారి అమ్మాయి
దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు
నిర్మాత: యస్. కృష్ణంరాజు
సహ నిర్మాతలు: డి. శ్రీరంగరాజు, ఆర్. విజయరామరాజు
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్
అన్నపూర్ణా ఫిల్మ్స్